విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 21, డిసెంబర్ 2025

21న పల్స్ పోలియోను సమన్వయంతో విజయవంతం చేయండి

0 -5 ఏళ్ల వయసు ఉన్న పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలి : కలెక్టర్

విశాలాంధ్ర-అనంతపురం టౌన్: ఈనెల 21వ తేదీన నిర్వహించే పల్స్‌పోలియో కార్యక్రమాన్ని సమన్వయంతో విజయవంతం చేయాలని కలెక్టర్ ఓ.ఆనంద్ పిలుపునిచ్చారు.ే పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం అనంతపురం నగరంలో ఆర్ట్స్ కళాశాల నుంచి సప్తగిరి సర్కిల్ వరకు నిర్వహించిన పల్స్ పోలియో అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని కలెక్టర్ పచ్చజెండా ఊపి ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పల్స్ పోలియోకు జిల్లాలో 2,84,774 మంది చిన్నారులు (0-5 సంవత్సరాల మధ్య) ఉన్నారని, జిల్లాలోని 31 మండలాల పరిధిలో 51 పిహెచ్సిలు, 25 యూపీహెచ్సీలు, 6 పిపియూనిట్లు కలుపుకుని మొత్తం 82 యూనిట్లలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 1,451, అర్బన్ ప్రాంతాల్లో 334 కలుపుకొని మొత్తం 1,785 పోలింగ్ బూత్‌లలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వివరించారు. ఇందుకోసం 5,247 మంది సిబ్బందిని నియమించామని చెప్పారు. బూత్ యాక్టివిటీని డిసెంబర్ 21వ తేదీన, ఆరోజు మిగిలి పోయిన వారికి ఇంటింటి గృహ సందర్శన యాక్టివిటీని 22వ తేదీ 22వ తేదీన నిర్వహించడం జరుగుతుందన్నారు. ట్రాన్సిట్ ప్రాంతాలు బస్ స్టేషన్ల, రైల్వే స్టేషన్లలో 58 బృందాలు, మొబైల్ టీంలు 68 ఏర్పాటు చేశామన్నారు.

అన్ని అంగన్వాడీ కేంద్రాలలోనూ ఐఈసీ కార్యక్రమాలను నిర్వహించామని, చిన్నారులు ఎవరూ కూడా మిగిలిపోకుండా, అందరికీ పోలియో చుక్కలు వేయించేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈబి.దేవి, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ శశిభూషణ్‌రెడ్డి, జిల్లా మలేరియా అధికారి ఓబులు, హెచ్ఈఈఓ త్యాగరాజు, డిప్యూటీ హెచ్ఇఈ గంగాధర్, వెంకటేష్ వ్యాక్సిన్ స్టోర్ మేనేజర్ డీఎస్వీ రాజు, కిరణ్ కుమార్, వివిధ నర్సింగ్ కళాశాల విద్యార్థినీలు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: కంబదూరు మండల కేంద్రంలోని సీ అండ్ ఐజీ చర్చిలో శనివారం సెమి క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పాల్గొన్నారు. చర్చి నిర్వాహకులు ఎమ్మెల్యేకి గజమాలతో ఘన స్వాగతం పలికారు.. ముందుగా ఎన్టీఆర్ సర్కిల్లో ఉన్న టీడీపీ వ్యవస్థపకుడు నందమూరి తారక రామారావు విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళి అర్పించారు.. అనంతరం క్రైస్తవ సోదర, సోదరీ మణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అందరి దేవుళ్ళు సమానమే కాబట్టి అన్ని దేవుళ్ళను నమ్ముతాము, అన్ని పండుగలు జరుపుకుంటామని తెలిపారు. వచ్చే ఏడాది క్రిస్మస్ లోగా కమ్యూనిటీ భవనం పూర్తయ్యేలా చూస్తామన్నారు. చిన్నప్పటి నుంచి మా తల్లిదండ్రులు నేర్పిన పద్ధతి మేరకు ఇతరులకు కొంత సాయం చేయడం అనేది నేను పాటిస్తున్నానని తెలిపారు. ఈ చర్చికి వచ్చి ప్రార్ధనలు చేసుకునే అన్ని కుటుంబాలకు క్రిస్మస్ పండుగ రోజున వస్త్రాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ శివన్న, నాయకులు శ్రీరాములు, డి.వెంకటేశు లు, ఆవుల తిప్పేస్వామి, మార్కెట్ యార్డ్ చైర్మన్ లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

వైద్యారోగ్య శాఖలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర

విశాలాంధ్ర-అనంతపురం టౌన్ : స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా డిఎంహెచ్ఓ డాక్టర్ ఈ బి దేవి ఆధ్వర్యంలో కార్యాలయ ఆవరణంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. కార్యాలయ ఆవరణను శుభ్రపరిచారు. అలాగే కార్యాలయ సిబ్బంది చేత స్వర్ణాంధ్ర, స్వచ్ఛ్ ఆంధ్రలో ప్రతి ఒక్కరం భాగస్వాములు అవుతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పరిపాలన అధికారి గిరిజ మనోహర్‌రావు, మలేరియా అధికారి ఓబులు, డాక్టర్ విష్ణుమూర్తి, డాక్టర్ సురేందర్‌రెడ్డి, త్యాగరాజు గంగాధర్ వెంకటేష్, బలరామిరెడ్డి, ప్రేమ్, సురేష్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ రాజీనామా చేయాలి

సీపీఐ-తంజీమే-ఏ-ఇన్సాఫ్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన

విశాలాంధ్ర-కణేకల్లు : సీపీఐ ఆల్ ఇండియా తంజీమే-ఏ-ఇన్సాఫ్ కమిటీ ఆధ్వర్యంలో కనేకల్ లో శనివారం ముస్లిం మైనార్టీల నేతృత్వంలో డిసెంబర్ 16న బీహార్ రాష్ట్ర రాజధాని పట్నాలో నిర్వహించిన బహిరంగ సభలో చోటుచేసుకున్న ఘటనను ఖండిస్తూ నిరసన ర్యాలీ చేపట్టారు. నిర్వాహకులు మాట్లాడుతూ ఆ రోజున బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ ఆయుష్ వైద్య డాక్టర్లకు నియామక పత్రాలు అందజేసే కార్యక్రమంలో పాల్గొనగా ముస్లిం సంప్ర దాయం ప్రకారం హిజాబ్ ధరించి పాల్గొన్న మహిళా వైద్యురాలు ఆయేషా నుస్రత్ పర్వీన్ హిజాబ్/నకాబ్‌ను ముఖ్యమంత్రి లాగినట్లు ఆరోపణలు రావడం తీవ్ర ఆగ్రహానికి కారణమైందని పేర్కొన్నారు. గౌరవప్రద పదవిలో ఉన్న వ్యక్తి ఇలాంటి ప్రవర్తన చేయడం మహిళల గౌరవానికి భంగం కలిగించడమేనని విమర్శించారు. ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో ప్రతి మహిళకు రక్షణ, స్వేచ్ఛ ఉండాలని మహాత్మా గాంధీ ఆకాంక్షించారని, అన్ని మతాలకు సమాన గౌరవం కల్పించేలా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాం గాన్ని రూపొందించారని నేతలు గుర్తు చేశారు. ఘటనకు బాధ్యత వహిస్తూ బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కనేకల్ మండల కార్యదర్శి ఎం.గౌస్ పీర్, మండల సహాయ కార్యదర్శులు ముల్లా శర్మాస్ వలి, ఎస్.బషీర్ అహ్మద్, నలీమా, రిహాన మద్దతు తెలిపారు.

దానాల్లో కెల్లా అన్నదానం ఎంతో గొప్పది

విశాలాంధ్ర బ్యూరో చీఫ్ డాక్టర్ జయ నందన్ రెడ్డి

విశాలాంధ్ర-శింగనమల: శింగనమల మరవకొమ్మలో శ్రీ ఋష్య శృంగ మహాముని రంగరాయల జ్ఞాపకార్థం జిల్లా విశాలాంధ్ర బ్యూరో చీఫ్ డాక్టర్ జయనందన్‌రెడ్డి 25వ శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శింగనమల ఎంపీడీవో భాస్కర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమం రామ్‌చరణ్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా విశాలాంధ్ర బ్యూరో చీఫ్ డాక్టర్ జయనందన్ రెడ్డి, ఎంపీడీవో భాస్కర్ మాట్లాడుతూ దానాల్లో కెల్లా అన్నదానం మహా గొప్పదని, ఆకలిగా ఉన్నవారికి అన్నం పెట్టడం మహా అదృష్టం అన్నారు. ఈ వారం నాకు అవకాశం కల్పించడం అదృష్టం అన్నారు. సాటి మనిషికి సేవ చేయడం, ఆదుకోవడం ఇది నాకు భగవంతుడిచ్చిన అవకాశం అన్నారు. అనంతరం డాక్టర్ జయనందన్ రెడ్డిని స్వామి వారి సన్నిధిలో శాలువాతో సత్కరించి స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. కార్యక్రమంలో రుషింగప్ప, నల్లప్ప, అయ్యప్ప మాలధారులు, శివ మాలాదారులు, శింగనమల, శివపురం , బండమీదపల్లి చక్రాయిపేట, పెద్దమట్లగొంది నాయనవారి పల్లి, సలకం చెరువు, గోవిందరాయునిపేట, శోధనపల్లి, పోతురాజు కాలవ, జూలా కాలవ, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

100 రోజుల ప్రణాళిక అమలుచేయాలి

విశాలాంధ్ర-గుత్తి: నోడల్ అధికారిగా నియమితులైన మున్సిపల్ కమీషనర్ జబ్బార్ మియా శనివారం ఉదయం ఎమ్మెస్ స్కూల్‌ను సందర్శించారు. 10వ తరగతికి సంబంధించిన విద్యార్థుల విద్యను మెరుగుదల కొరకు లీప్ - 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను పక్కాగా అమలు చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. 100 శాతం హాజరుతో పాటు ద్వారా మెరుగైన విద్య అందించి విద్యార్థులు మంచి మార్కులు సాధించేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్కూల్‌కు, నోడల్ అధికారిగా నాకు, మునిసిపాలిటికి మంచి పేరు తీసుకురాలని విద్యార్థులను ప్రోత్సహించారు. స్కూల్ ప్రిన్సిపాల్ కిరణ్,పి.ఈ.టి పుష్పరాజ్ డి.పి.ఓ నరేష్, ఉపాధ్యాయ సిబ్బంది, స్కూల్ సిబ్బంది, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులను ప్రతిఒక్కరూ గౌరవించాలి

పరిటాల సునీత

విశాలాంధ్ర బ్యూరో- అనంతపురం: పారిశుద్ధ్య కార్మికులు లేని ఊళ్లను ఊహించలే మని వారుంటేనే గ్రామాలైనా, పట్టణాలైనా పరిశుభ్రంగా ఉంటాయని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అభిప్రాయ పడ్డారు.పారిశుద్ధ్య కార్మికులను ప్రతి ఒక్కరూ గౌరవించాలని ఎమ్మెల్యే కోరారు. శనివారం అనంతపురం రూరల్ మండలం నారాయణపురం గ్రామపంచాయతీ పాపంపేటలో జరిగిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పారిశు ద్ధ్య కార్మికులతో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ప్రజలకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. మా పరిసరాల్ని పరిశుభ్రంగా ఉంచుకుంటామంటూ ప్రజలతో కలిసి మానహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేయించారు. పాపంపేట సచివాలయం పరిధిలో సమావేశం ఏర్పాటు చేసి అక్కడ ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం తర్వాత చెత్త సేకరణ కోసం తోపుడు బండ్లు, డస్ట్ బిన్లను, కార్మికులకు గ్లౌస్ లు, జాకెట్లను పంపిణీ చేశారు. ఆ తర్వాత కార్మికులతో కలిసి తేనీటి విందులో పాల్గొని.. వారి సమస్యలు గురించి అడిగి తెలుసుకున్నారు. విధులలో ఎటువంటి ఆటంకం కలిగినా మా దృష్టికి తీసుకు రావాలని ఎమ్మెల్యే సునీత సూచించారు. గ్రామపం చాయతీలో తయారు చేసిన వర్మీ కంపోస్ట్ ను ఎమ్మెల్యే కొనుగోలు చేశారు. పారిశుద్ధ్య కార్మికులు చేసే పనికి మనం ఎంత ఇచ్చినా తక్కువే అవుతుందన్నారు.అందుకే ప్రజలంతా కార్మికులకు కృతజ్ఞతతో గౌరవం చూపాలన్నారు.

వ్యవసాయ మెళకువలపై సిబ్బందికి శిక్షణా తరగతులు

విశాలాంధ్ర-తాడిపత్రి : పట్టణంలోని వ్యవసాయ కార్యాలయంలో శనివారం రెడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో రైతు సేవ కేంద్రం సిబ్బందికి శిక్షణ తరగతుల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా ఏడీఏ రవికుమార్ శాస్త్రవేత్తలు డాక్టర్ జి.శశికళ, త్రికల మాధవి, బి.కె. కిషోర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సేవ కేంద్రల సిబ్బంది తమ పరిధిలోని రైతులకు కొత్త సాంకేతికతను, పంట రక్షణ చర్యలను, నేల ఆరోగ్యం పరిరక్షణ పద్ధతులను సమర్ధంగా వివరించాల్సిన బాధ్యత ఉందన్నారు. పంటలలో శాస్త్రీయ పద్ధతులు అనుసరించడమే వ్యవసాయ స్థిరత్వానికి మార్గమని తెలిపారు. అలాగే వేరుశెనగ రకాలైన టిసిజిఎస్-1864, కె-6, కదిరి చిత్రావతి రకాల ప్రాముఖ్యత, వాటి దిగుబడి సామర్థ్యాన్ని రైతులకు తెలియజేయాలని చెప్పారు. వేరుశెనగ, కంది, ఆముదం, వరి, చీనీ, అరటి, దానిమ్మ పంటలలో ప్రధాన తెగుళ్ళు, చీడపీడల, నియంత్రణపై రైతులకు సూచనలు ఇవ్వాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు ఆంజనేయులు, చెన్న వీరస్వామి, కిరణ్ కుమార్, మహిత కిరణ్, తాడిపత్రి, పెద్దపప్పూరు, నార్పల, యల్లనూరు, పుట్లూరు మండలాల రైతు సేవ కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

వ్యర్థాల నుంచి ప్రజా వినియోగ ఉత్పత్తులు

విశాలాంధ్ర-రాప్తాడు: గ్రామాల్లో సేకరించే చెత్త నుంచి ప్రజా వినియోగ ఉత్పత్తుల తయారీకి ప్రోత్సాహం అందిస్తామని డీపీఓ నాగరాజు నాయుడు తెలిపారు. ప్రసన్నాయపల్లి గ్రామ పంచాయతీలో శనివారం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా పర్యావరణంలో అవకాశాల గురించి స్వయం సహాయక సంఘాలకు శిక్షణ ఎంపీడీఓ బి.విజయలక్ష్మి ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ వ్యర్థాల నుండి కళా ఉత్పత్తుల తయారీ, క్లాత్ బ్యాగులు - ప్రదర్శన, అమ్మకాల కౌంటర్, గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల్లో చెత్తను పొడిగా వేరు చేసి ఇచ్చేలా అధికారులు ప్రజలకు చైతన్యం కల్పించాలన్నారు. డిప్యూటీ ఎంపీడీఓ బి. అశోక్‌బాబు, ఆర్.డబ్ల్యు. ఎస్ ఏఈ వరలక్ష్మి, వి.బి.జి. రామ్.జి. ఏపీఓ ఎ.సావిత్రి, ప్రసన్నాయపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి హాజీవలి, వి.శశికళ, టీడీపీ నాయకులు పి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

పల్స్‌పోలియోలో పాల్గొనండి

విశాలాంధ్ర-కూడేరు: మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఉన్న బిజెపి నాయకులు, కార్యకర్తలు ఆదివారం జరిగే పిల్లలకు పోలియో చుక్కల మందు పంపిణీలో పెద్దఎత్తున పాల్గొని అధికారులకు సహకరించాలని కోరారు. నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు అమృతం అన్నారు. పల్స్ పోలియో కార్యక్రమం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నిర్వహిస్తుందని.. కావున ప్రతి ఒక్కరూ ఈ బృహత్తరమైన కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. అప్పుడే పుట్టిన బిడ్డ మొదలు ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలన్నారు.

గుత్తిలో స్వచ్ఛ ఆంధ్ర.. స్వర్ణ ఆంధ్ర ర్యాలీ..

విశాలాంధ్ర-గుత్తి : భారత ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం కలెక్టర్ ఆధ్వర్యంలో కమిషనర్ బి.జబ్బార్ మియా అధ్యక్షతన శనివారం గుత్తి మునిసిపాలిటీలో స్వచ్ఛ ఆంధ్ర.. స్వర్ణ ఆంధ్ర, సింగిల్ ప్లాసిక్ సంపూర్ణ నిషేధం, పల్స్ పోలియో కార్యక్రమం డిసెంబర్ 21, 22 వరకు ర్యాలీ కొనసాగింది. మేనేజర్ రాంబాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహబూబ్ భాష, ఆర్.ఓ సతీష్ కమలాకర్, ఏ.ఈలు గోవిందప్ప, హరికిరణ్ మెప్మా టి.యం.సిలు శ్రీనివాసరెడ్డి, చంద్రశేఖర్, సి.ఓ షరీఫ్, అమర్నాథ్, అయేషా, రమ్యతేజ,, సచివాలయ సిబ్బంది, మునిసిపల్ సిబ్బంది, పోలీసు సిబ్బంది, ఆశావర్కర్ల సిబ్బంది, మెప్మా ఆర్.పి.లు, మహిళా సంఘాల సభ్యులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

జేఎన్‌టీయూకు గోల్డెన్ అవార్డు

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ: ఏపీ రాష్ట్ర ఇంధన పరిరక్షణలో జేఎన్టీయూకు గోల్డెన్ అవార్డును శనివారం విజయవాడలో ఏపీ స్టేట్ ఎనర్జీ కన్జర్వేషన్ మిషన్ అవార్డులో ప్రధాన చీఫ్ సెక్రటరీ కె.విజయానంద్, ఏపీ ఎస్పీడీసీఎల్ సిఎండి పి. పుల్లారెడ్డి, సీఈఓ ఏపీ ఎస్ ఈ సీఎం ఎస్.నాగలక్ష్మి చేతుల మీదుగా ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.కృష్ణయ్య అవార్డును అందుకున్నారు. జేఎన్టీయూ అనంతపురం విశ్వవిద్యాలయం చేసిన వర్స్ విద్యుత్ సంస్కరణలు పాటించి, సోలార్ విద్యుత్ ద్వారా స్వయం విద్యుత్ ఉత్పత్తి, ఎల్ఈడి వీధి లైట్లు, ట్యూబ్ లైట్లు బదులుగా ఎల్ఈడి లైట్లు అమర్చడం కార్బండైయాక్సైడ్(సి ఓ 2 రెడెక్షన్) ను 2,800 టన్నులను తగ్గించడం, విద్యుత్తు ఆదా, పొదుపుని పాటించి మార్గదర్శకంగా నిలిచారు. కార్యక్రమంలో ఈఈ ఈవిభాగం హెచ్.ఓ.డి. డాక్టర్ ఎం. రామశేఖర్ రెడ్డి, ఏఈఈ కె.శ్యాంబాబు పాల్గొన్నారు.

ప్లాస్టిక్‌ను నిషేధిద్దాం ..

విశాలాంధ్ర-ఉరవకొండ: ప్లాస్టిక్‌ను నిషేధించి పర్యావరణాన్ని కాపాడుదామని ఎంపిడిఒ రవి ప్రసాద్ అన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఉరవకొండ పట్టణంలో ప్లాస్టిక్ నిషేధం వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ఇంటింటికీ ఒక చెట్టును నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ సీనియర్ నాయకులు ప్యారం కేశవానంద, డిప్యూటీ ఎంపీడీవో సతీష్ కుమార్, గ్రామ కార్యదర్శి మహమ్మద్ రఫీక్, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ జయప్రకాష్‌గౌడ్, సచివాలయ పంచాయతీ సిబ్బంది వార్డు సభ్యులు పాల్గొన్నారు.

మూడు ఇసుక టాక్టర్లు పట్టివేత

విశాలాంధ్ర-నార్పల : మండల కేంద్రంలోని ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా మట్టి తరలిస్తున్న మూడు ట్రాక్టర్ ను సీజ్ చేసి వాహనాన్ని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు ఎస్సై సాగర్ తెలిపారు. అక్రమంగా ఎర్రమట్టి తరలిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

అభివృద్ధి శూన్యం..

విశాలాంధ్ర-రాయదుర్గం: రాయదుర్గం నియోజకవర్గ ప్రజలు ముగ్గురు నాయకులకు మూడుసార్లు అవకాశాలు ఇచ్చినా, నియోజకవర్గానికి వారు చేసిన అభివృద్ధి ఏమిటో ఇప్పటికీ జవాబు లేదని రాయదుర్గం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఇంచార్జి గౌని ప్రతాప్ రెడ్డి మండిపడ్డారు. చేసిన పనులు ఉంటే జీఓలతో కూడిన శ్వేతపత్రాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాపు కాలవ మధ్య అధికార కూటమి నేతలు పరస్పర విమర్శలతో కాలం గడుపుతుండగా, రాయదుర్గం అభివృద్ధి అటకెక్కిందని విమర్శించారు. ప్రజల సమస్యలపై నోరు విప్పని నేతలు స్వప్రయోజనాలకే పరిమితమయ్యారని ఆరోపించారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో శాశ్వత మంచినీటి పథకాలు, సంక్షేమఅభివృద్ధి సమన్వయం తో రాయదుర్గం ప్రజలకు నిజమైన మేలు జరిగిందని గుర్తుచేశారు. అమలుకాని హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రజలను మోసం చేస్తోందని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కలహాల కూటమిని పక్కనపెట్టి రాయదుర్గం సర్వతోముఖాభివృద్ధి కోసం కాంగ్రెస్ సత్తా చాటాలని పిలుపునిచ్చారు.

రేపు పట్టుబడ్డ వాహనాలకు వేలం

విశాలాంధ్ర-డి.హీరేహాళ్ : మండలం పిఎస్ పరిధిలో ఎక్సైజ్ కేసులలో పట్టుబడిన 5 మోటార్ సైకిల్ వాహనాలను ఎక్సైజ్ అధికారుల సమక్షంలో సోమవారం డి.హీరేహాల్ పీఎస్‌లో బహిరంగ వేలం జరుగుతుంది. కావున ఆసక్తి గలవారు రూ.3 వేలు దరావత్తు సొమ్ము చెల్లించి వేలంపాటలో పాల్గొనవచ్చు అని ఎస్ఐ గురు ప్రసాద్ రెడ్డి తెలిపారు.

చెత్త నుంచి సొంత ఆదాయం సమకూర్చుకోవాలి

విశాలాంధ్ర-రాప్తాడు: గ్రామాల్లో విస్త కార్మికులు సేకరించిన చెత్త నుంచి పంచాయతీలు సొంత ఆదాయం సమకూర్చుకునేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని డి.పి.ఓ నాగరాజు నాయుడు సూచించారు. రాప్తాడు ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం పంచాయతీ కార్యదర్శులకు, డిజిటల్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు, విలేజ్ సర్వేయర్లకు వీఆర్ఓ మండల స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పారిశుద్ధ్య కార్మికులు గ్రామాల్లో ప్రతిరోజు విధిగా చెత్తను సేకరించేలా కార్యదర్శులు పర్యవేక్షించాలన్నారు. అనంతరం చెత్త సేకరణ కొరకు కొత్త తోపుడు బండ్లను పంచాయతీ కార్యదర్శులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీమతి బి.విజయలక్ష్మి, గౌరవ డిప్యూటీ ఎంపీడీఓ బి.అశోక్ బాబు, జీఎస్.డబ్ల్యూ. ఎస్ డిప్యూటీ ఎంపీడీఓ కె.అచ్యుతానంద బాబు, ఆర్.డబ్ల్యు.ఎస్ ఏఈ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీలో అవకతవకలు జరిగితే చర్యలు..

విశాలాంధ్ర-బొమ్మనహాల్: నిత్యావసర సరుకుల పంపిణీలో ఎటువంటి అవకతవకలు జరగకుండా చూసుకోవాలని రేషన్ డీలర్లుకు బొమ్మనహాళ్ తహశీల్దార్ మునివేలు సూచించారు. శనివారం స్థానిక స్త్రీశక్త భవన్లో స్టోర్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ అర్హులైన వారికి సరుకులు సమయానికి, సక్రమంగా అందేలా చూసుకోవాలని ఎలాంటి ఫిర్యాదులు రాకుండా పారదర్శకంగా వ్యవహరించాలని ఆదేశించారు. ప్రజల అవసరాలు దృష్టిలో ఉంచుకుని ఎవరూ ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వం అందిస్తున్న సరుకులు నిర్దిష్ట బరువులు, పరిమాణంలో లోపం లేకుండా ఇవ్వాలని స్పష్టం చేశారు.

పైప్‌లైన్ లీకేజీతో ప్రమాదాలకు ఆహ్వానం

విశాలాంధ్ర-రాయదుర్గం : పట్టణం కోట ముక్కుద్వారం సమీపంలో రోడ్డు దిగువ ఉన్న ప్రాంతంలో నెలల తరబడి కొనసాగుతున్న పైప్‌లైన్ లీకేజీపై మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నట్లు మారిందని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ వెంకటరమణ బాబు తీవ్రంగా మండిపడ్డారు. శనివారం ఉదయం స్థానికులతో కలిసి లీకేజీ ప్రాంతాన్ని పరిశీలించారు. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రధాన రహదారిపై మూడు నెలలుగా తాగునీరు వృథాగా పోతున్నా అధికారులు కళ్లుమూసుకుని కూర్చున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డుపై నిరంతరం నీరు ప్రవహించడంతో వాహనాల స్లిప్ అవుతూ ప్రమాదాలు జరుగుతున్నా జరిగే పరిస్థితి నెలకొన్నప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం అత్యంత బాధ్యతా రాహిత్యమని విమర్శించారు. ఏదైనా పెద్ద ప్రమాదం జరిగితే దానికి పూర్తి బాధ్యత మున్సిపల్ అధికారులదేనని అన్నారు. ప్రజల నుంచి పదేపదే ఫిర్యాదులు వచ్చినా లీకేజీ ఎక్కడుందో గుర్తించలేకపోవడం అధికారుల అసమర్థత కు నిదర్శనమని అన్నారు. మున్సిపల్ అధికారులు పైప్‌లైన్ లీకేజీని గుర్తించి శాశ్వత మరమ్మతులు చేపట్టాలని, లేకపోతే ప్రజలతో కలిసి మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

ప్రకృతి వ్యవసాయంతో అనేక లాభాలు

విశాలాంధ్ర-ఉరవకొండ : ప్రకృతి వ్యవసాయంతో ఆర్థిక లాభాలతో పాటు ఆరోగ్యం కూడా బాగుంటుందని విషపూరిత ఆహార ధాన్యాలు తింటూ అనేకమంది రోగాల బారిన గురవుతున్నారని ఏపీ సిఎన్ ఎఫ్ఆర్ వైఎస్ఎస్ మండల ట్రైనర్ ఎం ధనుంజయ పేర్కొన్నారు. శనివారం వజ్రకరూరు మండలం రూపా నాయక్ తండా గ్రామపంచాయతీలో ఇంటర్నేషనల్ హ్యూమన్ శాలిడారిటీ ప్రోగ్రాం లో భాగంగా ప్రకృతి వ్యవసాయంతో సాగు చేస్తున్న ఏటీఎం మోడల్ ఏ గ్రేడ్ మోడల్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు ప్రకృతి వ్యవసాయానికి అలవాటు పడాలని.. రసాయనాల జోలికి వెళ్లకుండా కషాయాలతో పంటలను సాగు చేయడం వల్ల అనేక లాభాలు కలవని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సిరి కల్చర్ అధికారులు వ్యవసాయ శాఖ అధికారులు ఉద్యాన శాఖ వారులతో పాటు ఎస్‌డిఏ నాగరాజు ఆర్ తొలిచా నాయక్ ఐసిఆర్‌పిలు ఎస్‌కే సుబ్రహ్మణ్యం నాయక్ రైతులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమగ్రాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక ..

విశాలాంధ్ర-అనంతపురం రూరల్ : విద్యార్థుల సమగ్రాభివృద్ధికి 75 రోజుల ఖచ్చితమైన కార్యాచరణ ప్రణాళికను అమలు చేయనున్నట్లు పాపంపేట క్లస్టర్ స్కూల్ కాంప్లెక్స్ కార్యదర్శి, కక్కలపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, రాయలసీమ ప్రజా సమాఖ్య అధ్యక్షులు గొర్తి వెంకటస్వామి వెల్లడించారు. ఎఫ్.ఎల్.ఎన్. శిక్షణకు సంబంధించిన ముద్రిత సామగ్రిని శనివారం పంపిణీ చేశారు. స్కూల్ కాంప్లెక్స్ చైర్‌పర్సన్ పుల్లా లక్ష్మీదేవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్యదర్శి గొర్తి వెంకటస్వామి, సి.ఆర్.పి. వెంకటేశులు, కాంప్లెక్స్ పరిధిలోని పలువురు ప్రధానోపాధ్యాయులు హాజరయ్యారు. కార్యదర్శి గొర్తి వెంకట్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా 131 శిక్షణ కేంద్రాలకు ముద్రిత సామగ్రి సిద్ధం చేయడం సంతోషకరమన్నారు. క్లస్టర్ కాంప్లెక్స్ హెడ్‌ల ద్వారా తమ పరిధిలోని అన్ని ప్రాథమిక పాఠశాలలకు ఈ ముద్రిత సామగ్రిని పంపిణీ చేశామన్నారు. ఉపాధ్యాయులు 75 రోజుల ఎఫ్.ఎల్.ఎన్. యాక్షన్ ప్లాన్‌ను అమలు చేస్తారని చెప్పారు. రోజువారీ తరగతి బోధనలో తప్పనిసరిగా వినియోగించాలని వెంకట్ కోరారు. మండల విద్యాశాఖాధికారులు, క్లస్టర్ హెడ్‌మాస్టర్లు అన్ని ప్రాథమిక పాఠశాలల్లో ముద్రిత టిఎల్ఎం సరైన వినియోగాన్ని క్షుణ్ణంగా పర్యవేక్షిస్తారన్నారు. క్లస్టర్ సమావేశంలో నిర్ణయించిన టైమ్‌లైన్ ప్రకారం ఉపాధ్యాయులు చేత్తో టిఎల్ఎం తయారు చేశారన్నారు. ఏపీ సమగ్ర శిక్ష ద్వారా 40 శిక్షణ వీడియోలు రూపొందించడం చాలా ప్రయోజనకరమన్నారు. ముద్రిత, చేతితో తయారు చేసిన టిఎల్ఎం, 75 రోజుల ఎఫ్ఎల్ఎన్ యాక్షన్ ప్లాన్ పిల్లల వాచక, గణిత నైపుణ్యాల అభివృద్ధే లక్ష్యంగా వున్నాయని తెలిపారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 21, డిసెంబర్ 2025

ప్రజల శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ వాహనాలు కీలకం

▶ ఎమ్మెల్యే కందికుంట సహకారం ఎంతో అభినందనీయం
: ఎస్పీ ఎస్. సతీష్ కుమార్

విశాలాంధ్ర-కదిరి : ప్రజల శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ వాహనాలు కీలకమని ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ పేర్కొన్నారు. కదిరి ఎమ్మెల్యే కందికుంట రూ.కోటి మూడు లక్షల విలువ చేసే (8పోలీస్ వాహనాలు) రూ.8 లక్షలు విలువ చేసే డే విజన్,నైట్ విజన్2 డ్రోన్ కెమెరాలను శ్రీమత్ ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వద్ద వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి పోలీస్ శాఖకు అందించారు. ఎస్పీ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో తక్షణమే సంఘటన స్థలానికి చేరుకోవడానికి వాహనాలు ఎంతో అవసరమని, ప్రజల నుంచి పీజీఆర్ఎస్ ద్వారా వచ్చే ఫిర్యాదులకు త్వరితగతిన స్పందించి సమస్యలు పరిష్కరించాలంటే పోలీస్ వాహనాలు కీలకమన్నారు.దీనిని అర్థం చేసుకుని సహకరించిన ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్‌కు, దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ తాను కోరిన వెంటనే పారిశ్రామికవేత్తలైన తన స్నేహితులు, సీఎస్ఆర్ నిధులు అందించారని, ఆ నిధులతో వాహనాలు, డ్రోన్లు కొనుగోలు చేసి పోలీస్ శాఖకు అందించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో కూడా పోలీస్ శాఖకు అన్ని విధాలా సహకరిస్తామని తెలిపారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉందని,దాన్ని పూర్తిగా నియంత్రిం చేందుకు అవసరమైన సహకారం అందిస్తామన్నారు. కదిరిని స్మార్ట్ టెంపుల్ టౌన్‌గా తీర్చిదిద్దేం దుకు పోలీస్ శాఖతో సమన్వయంతో పని చేయాలని ఎస్పీని కోరారు. నేరాలను పూర్తిగా నిర్మూలించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. పట్టణ శాంతిభద్రతల పరిరక్షణలో ప్రభుత్వం తరపున తాము ముందుండి అన్ని విధాలుగా సహకరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం ఎస్పీ సత్యసాయి జిల్లా పోలీసుల తరపున ఎమ్మెల్యే దాతలను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అంకిత సురాని, డీఎస్పీ శివన్నారాయణస్వామి, సిఐలు నారాయణరెడ్డి నాగేంద్ర నిరంజన్‌రెడ్డి, టెంపుల్ అధికారులు ప్రజాప్రతినిధులు, దాతలు పాల్గొన్నారు.

స్వచ్ఛత సుస్థిర అభివృద్ధికి పునాది

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం రెవెన్యూ డివిజినల్ అధికారి కార్యాలయంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించామని ఆర్డీఓ మహేష్ తెలిపారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి కలిగే నష్టాలను నివారించాలనే ఉద్దేశంతో, కార్యాలయ పరిసరాలను ప్లాస్టిక్ రహితంగా మార్చే దిశగా ఒక ముఖ్యమైన అడుగు వేయాలన్నారు. ఇందులో భాగంగా కార్యాలయ సిబ్బందికి స్టీల్ వాటర్ బాటిళ్లు పంపిణీ చేశామన్నారు. రోజువారీ జీవనంలో ప్లాస్టిక్ బాటిళ్ల వినియోగాన్ని పూర్తిగా తగ్గించి, పునర్వినియోగా నికి అనుకూలమైన స్టీల్ బాటిళ్లను ఉపయోగించా లని సూచించారు. ఎస్ఏ ఎస్ఏ కార్యక్రమం ద్వారా పరిశుభ్రమైన పరిసరాలు, ఆరోగ్యకరమైన సమాజం, సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో కతి జూన్ కుప్రా, కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తూకాల్లో మోసాలకు పాల్పడితే చర్యలు తప్పవు...?

విశాలాంధ్ర-గుడిబండ: ప్రభుత్వ చౌక ధాన్యపు దుకాణాల్లో షాపు యజమానులు కార్డు దారులకు నిత్యవసర సరుకులు పంపిణీ సమయంలో తూకాల్లో మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హిందూపురం లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ శివశంకర్ పేర్కొన్నారు సోమవారం మండల కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో చౌక ధరల దుకాణ యజమానుల వద్ద ఉన్న తూనిక కొలతలకు తనిఖీ చేసి పరిశీలించి సీల్ వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో 43 చౌక ధరల దుకాణం డీలర్లు దగ్గర ఉన్న తూనిక కొలతల పరికరాలను పరిశీలించి సీల్ వేశామని.. అనంతరం ఎఫ్‌పి షాప్ డీలర్లకు పలు సలహాలు సూచనలు అందించారు రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న నిత్యావసర సరుకులు బియ్యం కందిపప్పు చక్కెర వాటిని కార్డుదారులకు సమయానికి అందుబాటులో ఉండి సరైన తూకంతో సక్రమంగా అందించాలన్నారు వినియోగదారుల నుండి ఫిర్యాదు అందకుండా వచ్చిన కార్డుదారులతో మర్యాదగా మాట్లాడాలని.నిత్యవసర సరకులు కొలతల్లో ఎలాంటి వ్యత్యాసం లేకుండా కార్డుదారులకు అందించాలన్నారు.తూకాల్లో తేడా వస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా చౌక ధాన్యపు దుకాణాల వద్దకు వచ్చిన కార్డు దారులకు తగ్గిన జీఎస్టీ ధరలపై వారికి అవగాహన కల్పించాలని డీలర్లకు సూచించారు. కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీధర్, సిఎస్ డీటీ నవీన్, తూనికలు కొలతల శాఖ అధికారులు మారుతి ప్రకాష్.రెవెన్యూ శాఖ అధికారులు లీగల్ మెట్రాలజీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోలియో రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యం..

కలెక్టర్ శ్యాం ప్రసాద్

విశాలాంధ్ర-పుట్టపర్తి: జిల్లా వ్యాప్తంగా ఈనెల 21న ఆదివారం నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని వందశాతం విజయవంతం చేయాలన్నదే లక్ష్యం అని జిల్లా కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం పల్స్ పోలియో కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో పుట్టపర్తిలోని ఎనుములపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి గణేష్ సర్కిల్ వరకు నిర్వహించిన పల్స్‌పోలియో అవగాహన ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఐదు సంవత్సరాలలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాల్సిన బాధ్యత తల్లిదండ్రుల దేనని స్పష్టం చేశారు.

పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. జిల్లాలో 0-5 సంవత్సరాలలోపు ఉన్న 2,11,391 మంది పిల్లలకు డిసెంబర్ 21న పోలియో చుక్కలు వేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా 2037 పోలియో బూతులు, 8140 మంది సిబ్బంది ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని వివరించారు. డిసెంబర్ 22, 23 తేదీలలో ఇంటింటి సర్వే నిర్వహించి, పోలియో చుక్కలు పొందని పిల్లలను గుర్తించి ఇంటి వద్దనే చుక్కలు వేయడం జరుగుతుం దని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.ఫైరోజాబేగం ఆధ్వర్యంలో, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ కె. సురేష్ బాబు పర్యవేక్షణలో నిర్వహించారు.

హత్య కేసును ఛేదించినందుకు ఏబీసీడీ అవార్డు

విశాలాంధ్ర-ధర్మవరం: హత్య కేసు ఛేదించిన పోలీసులకు ఉత్తమ అవార్డు దక్కింది. 2024వ సంవత్సరంలో ధర్మవరం నియోజకవర్గంలోని ధర్మవరం మండలం నాగలూరు గ్రామం, పెద్ద వంక వద్ద ఒక గుర్తు తెలియని మగ శవం గురించిన కేసులో మృతున్ని గుర్తించి, తర్వాత మృతుని మరణం పై అనుమానం వచ్చినందున ఒక సంవత్సరం తర్వాత పూడ్చిన శవాన్ని బయటకు తీసి రీ పోస్ట్ మార్టం చేయించి మృతున్ని చంపిన ఏ1 నుండి ఏ5 నిందితులను పట్టుకొని వారిని రిమాండ్ చేసిన విషయంలో డిజిపి హరీష్ కుమార్ గుప్తా అప్పటి ఎస్పీ రత్న, డి.ఎస్.పి హేమంత్ కుమార్ధర్మవరం, రూరల్ సీఐ ప్రభాకర్, ధర్మవరం రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్.ఐ శ్రీనివాసులు, వారి సిబ్బంది బి.చక్రు నాయక్, జి.బాలకృష్ణ కె.అనిల్ కుమార్‌లను ఉత్తమ (ఏబిసిడి) అవార్డు కింద అభినందించి వారికి నగదు బహుకరించారు. జిల్లా సిఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

వ్యక్తిగత శుభ్రత పాటిద్దాం.. ఆరోగ్యాన్ని కాపాడుకుందాం

ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

విశాలాంధ్ర-కదిరి: వ్యక్తిగత శుభ్రత పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకుందామని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో ఏర్పాటు చేసిన ముస్తాబు కార్యక్రమం లో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రతను పెంచే ఉద్దేశంతో పాఠశాలలు, కళాశాలలో 'ముస్తాబు' కార్యక్రమం చేపట్టిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ ఆధ్వర్యం లో ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అన్నారు. విద్యార్థులు, ఉపాధ్యా యులు కలిసి తమ పాఠశాల ప్రాంతాలని పరిశు భ్రంగా ఉంచుకోవాలని సూచించారు. విద్యార్థులు ఆరోగ్యం పట్ల అశ్రద్ధ చేయకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవా లని కోరారు. విద్యార్థులు వారంతపు పరిశుభ్రత చెక్‌లిస్ట్ గోళ్లు, జుట్టు, పాఠశాల యూనిఫామ్ శుభ్రంగా ఉంచుకోవడమే ముస్తాబు కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్, ఎంపీడీవో పోలప్ప, తహసిల్దార్ మురళీకృష్ణ, విద్యాశాఖ అధికారులు చెన్న కృష్ణ, ఓబుళరెడ్డి, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి..

విశాలాంధ్ర-ధర్మవరం: మండలంలోని గ్రామీణ ప్రాంతాలలో ఈనెల 21న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని గ్రామ ప్రజలందరూ కూడా విజయవంతం చేయాలని రూరల్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ దిలీప్, డాక్టర్ పుష్పలత తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పల్స్ పోలియో కార్యక్రమాన్ని డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ చెన్నారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. రూరల్ పరిధిలోని ఆరోగ్య కేంద్రాలలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీని కూడా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం మొత్తం గ్రామీణ ప్రాంతాలలో 51 బూతులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.4,438 మంది జీరో నుండి 5 సంవత్సరాలలోపు పిల్లలు కలరని తెలిపారు. వీరందరికీ ఈనెల 21వ తేదీన బూత్ కేంద్రాలలో పల్స్ పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. అనంతరం ఈనెల 22వ, 23వ తేదీలలో ఇంకను పోలియో చుక్కలు వేయించుకొని వారి పిల్లలకు ఇంటింటా వెళ్లి సర్వే జరిపి వారికి కూడా పల్స్‌పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. నూటికి నూరు శాతం పల్స్ పోలియో చుక్కలను వేయడమే మా ధ్యాయమని తెలిపారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పల్స్ పోలియోపై అవగాహన ర్యాలీ..

విశాలాంధ్ర-ధర్మవరం: ఈనెల 21వ తేదీన దేశవ్యాప్తంగా నిర్వహించే పల్స్ పోలియో నిర్వహణ కార్యక్రమంపై డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ చెన్నారెడ్డి, డాక్టర్ హరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పట్టణములో ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన పట్టణంలోని 259 బూతులలో పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని సిద్ధం చేశామన్నారు. ఈ చుక్కల కార్యక్రమంలో జీరో నుండి ఐదు సంవత్సరాలలోపు ఉన్నవారికి వేయబడునని తెలిపారు. ప్రస్తుతం పట్టణంలో ఈ వయసు ఉన్నవారు 52,352 మంది కలరని తెలిపారు. ఒక్కొక్క బూతుకు నలుగురిని నిర్వహించామని తెలిపారు. 21వ తేదీ తర్వాత, ఈనెల 22వ 23వ తేదీలలో ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేయబడినది తెలిపారు. కావున కుటుంబంలోని ఇంట్లో 0-5 సంవత్సరాలలోపు ఉన్న బాల బాలికలకు తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు. అందుకోసమే ఈ ర్యాలీలో అవగాహన ర్యాలీని నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ చుక్కలు వేయించడం వలన పోలియో వ్యాధి రాదు అని వారు స్పష్టం చేశారు. కార్యక్రమంలో పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యులు సురేష్, ప్రియా, శ్రావణి, శ్వేతతో పాటు హెల్త్ అసిస్టెంట్లు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయించండి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని 0-5 సంవత్సరాలలోపు ఉన్న పిల్లలకు తల్లిదండ్రులు ఈ నెల 21వ తేదీన ఆదివారం పోలియో చుక్కలు తప్పక వేయించాలని యువర్స్ ఫౌండేషన్ సెక్రెటరీ జయరాం, పి ఆర్ ఒ చౌటిపల్లి రాధాక ృష? తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ సూచించారు.. అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి 5 ఏళ్లలోపు వయసున్న చిన్నారులకు ఈనెల 21న పోలియో చుక్కలు వేస్తారన్నారు. అంగవైకల్యం కలగకుండా ముందు జాగ్రత్త చర్యగా తల్లిదండ్రులు తమ పిల్లలకు రెండు పోలియో చుక్కలు తప్పక వేయించాలని అన్నారు. ముఖ్యంగా ధర్మవరం పట్టణంలోని స్వాతి క్లినిక్ నందు ఆదివారం నాడు పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. అదేవిధంగా ఎవరైనా ఆరోజు పోలియో చుక్కలు వేయించి లేకపోతే మరో రెండు రోజులు పోలియో కార్యదర్శులుతో పిల్లలకు పోలియో చుక్కలు వేయించుకోవాలన్నారు. దేశాన్ని పోలియో రహిత దేశంగా చేయడమే లక్ష్యన్నారు చిట్టచివరి కేసు 2011లో నమోదయిందన్నారు ఈ పోలియో మన దేశంలో అయితే లేదు కానీ మన పక్క దేశాల్లో ఉన్న పాకిస్తాన్, ఆఫెనిస్తాన్ దేశాల్లో ఉంది ఇది గాలి ద్వారా వ్యాప్తి చెందే వ్యాధి కాబట్టి రెండు చుక్కలు వేయిస్తే నిండు జీవితాన్ని పిల్లలకి ఇవ్వొచ్చని తెలిపారు. పట్టణంలో పల్స్ పోలియో చుక్కలు కార్యదర్శులు ఇంటింటికి వెళ్లి చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేస్తారు. ముఖ్యంగా ఈనెల 22వ తేదీ సోమవారం నాడు పోలియో చుక్కల వేసే కార్యదర్శుల కొరకు 300 మందికి భోజనం ప్యాకెట్లను అందజేస్తామన్నారు.

ఆలయానికి విరాళం అందజేత

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని యాదవ వీధిలో గల స్వయంభు వినాయక దేవాలయ అభివృద్ధి కోసం జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి, భార్య ఛాయాదేవి దంపతులు ఆలయ కమిటీ సభ్యులకు రూ.50 వేలను విరాళంగా అందజేశారు. అనంతరం దంపతులు మాట్లాడుతూ దైవ ఆజ్ఞ లేనిదే ఏ కార్యము కూడా జరగదని, ప్రతి వ్యక్తి తనకున్న దానిలో దానం చేయడము అలవాటు చేసుకోవాలని తెలిపారు. తదుపరి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు వారు దంపతుల పేరిటన ప్రత్యేక పూజలు నిర్వహించి, ఘనంగా సన్మానించారు. అనంతరం దంపతులకు కృతజ్ఞతలను తెలియజేశారు.

జిల్లా యాదవ మహాసభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పుట్టపర్తి: యాదవ మహాసభను జయప్రదం చేయాలని జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు లక్ష్మీనరసప్ప యాదవ్ పేర్కొన్నారు. శనివారం సాయి ఆరామంలో జిల్లా యాదవ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 28న పుట్టపర్తి లోని గణేష్ సర్కిల్ వద్ద ఉన్న సాయి ఆరామంలో జిల్లా యాదవ మహాసభ నిర్వహించినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనరసప్ప యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అఖిలభారత యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంగళరావు, రాష్ట్ర టీడీపీ పార్టీ ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర యాదవ సంఘం నాయకులు పాల్గొంటారన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో యాదవులకు జనాభా ప్రాతిపదికన ప్రతి రాజకీయ పార్టీ సముచిత స్థానాలు కేటాయించాలని నిర్ణయించడం జరుగుతుందన్నారు. యాదవులు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా ఎదగడానికి పలు నిర్ణయాలు తీసుకొని చర్చించడం జరుగుతుం దన్నారు. యాదవ కులం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి యాదవులలో చైతన్యం తీసుకురావడానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దేవ నరసింహప్ప యాదవ్, జిల్లా యాదవ సంఘం నాయకులు శ్రీరామ్ యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింహులు యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల ఉమాపతి యాదవ్, యాదవ్ సంగం నాయకులు గంగాధర్ యాదవ్, రంగస్వామియాదవ్, బాబుయాదవ్, రాజగోపాల్ యాదవ్, వెంకటేష్ యాదవ్, వేణుగోపాల్ యాదవ్ పాల్గొన్నారు.

అంగన్వాడీ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండలోని సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకం ఐసిడిఎస్ ద్వారా కింది తెలిపిన ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని వాటికి దరఖాస్తుదారులు దరఖాస్తు చేసుకోవచ్చని..ఐసిడిఎస్ పెనుకొండ ప్రాజెక్ట్ సిడిపిఓ ధనలక్ష్మి తెలిపారు. తోటగెర, అర్బన్ కాలనీలలో ఖాళీలు ఉన్నట్లు అలాగే రొద్దం మండలంలోని రొద్దం 2, గోనిమేకలపల్లి, ఆర్.కొట్టాల, పెద్దపల్లి, గ్రామాలలో ఖాళీలు ఉన్నట్లు ఆ గ్రామాలలో రిజర్వేషన్లను నిర్ణయించామని అభ్యర్థులు వివాహితులై ఉండాలని, 21 ఏళ్లు పైబడి 35 ఏళ్లలోపు ఉండాలని విద్యార్హత 10వ తరగతి పాసై ఉండాలని తెలిపారు. వీరు పెనుకొండలోని ఐసిడిఎస్ ఆఫీసులో నోటీసు బోర్డులో చూసి అప్లై చేసుకోవచ్చు అని తెలిపారు.

నవోదయలో క్రీడా పోటీలు

విశాలాంధ్ర-లేపాక్షి : క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయని లేపాక్షి పిహెచ్సీ డాక్టర్ వెంకటచిరంజీవి, యూనియన్ బ్యాంకు మేనేజర్ జనార్ధన్ పేర్కొన్నారు. శనివారం ఉదయం లేపాక్షిలోని జవహర్ నవోదయ విద్యాలయంలో జరిగిన అథ్లెటిక్ పోటీలు ప్రారంభోత్సవానికి వారు అతిథితులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు విద్యార్థులు చదువుతో పాటు క్రీడా పోటీలో పాల్గొని జాతీయ. అంతర్జాతీయ పోటీల్లో రాణించాలని. క్రీడల్లో ప్రతిభ పొందిన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాల్లో ఈ సర్టిఫికెట్లు ఎంతగానో ఉపయోగపడుతాయని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ నాగరాజు మాట్లాడుతు విద్యార్థులకు క్రమ శిక్షణ ప్రాధాన్యతను విపులంగా వివరించారు. శారీరక పరిశ్రమ ప్రాముఖ్యత, క్రీడా పోటీల ప్రాముఖ్యతను 'విద్యార్థులకు తెలియజేశారు. నవోదయ విద్యాలయ స్థాయి పోటీల్లో బాలురు, బాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మృతదేహాన్నిఖననం చేసేందుకు దారి లేదని ఆందోళన

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండలపరిధిలోని దేమకైతెపల్లి పంచాయితీ కొర్లకుంట గ్రామానికి చెందిన అంజినమ్మ శుక్రవారం అర్ధరాత్రి మృతి చెందింది.ఆ గ్రామంలోని స్మశాన వాటికకు దారి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కాలనీవాసులకు దిక్కుతోచని స్థితిలో మండల తహసిల్దార్ కార్యాలయానికి శవాన్ని తరలించారు. శవాన్ని ఎక్కడ దహన సంస్కరణలు చేయాలో అధికారులే చెప్పాలని నిరసన వ్యక్తం చేశారు. స్మశాన వాటికకు దారి చూపని ఎడల తహసిల్దార్ కార్యాలయం ముందే దహన సంస్కరణలు చేస్తామని ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి, సిపిఐ హిందూపురం కార్యదర్శి కని శెట్టిపల్లి వినోద్ , సిపిఎం రైతు సంఘం నాయకుడు ఫిరంగి ప్రవీణ్, గ్రామస్తులు గోపాల్ కృష్ణ, నరేంద్రలు హెచ్చరించారు, గత రెండు నెలల క్రితం మంగేష్ అమ్మ మృతి చెందడంతో నిరసన తెలుపాలని ప్రయత్నించగా అధికారులు అడ్డుపడి దారి ఏర్పాటు చేయిస్తామని వాగ్దానం చేశారు, అంతేకాక గ్రామం నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు పాదయాత్ర చేసి నిరసన తెలిపిన చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, ఆర్డీవో ఆనంద్ కుమార్, స్థానిక రెవెన్యూ అధికారులు, డి.ఎస్.పి వెంకటేశులు, రూరల్ సీఐ జనార్దన్, ఎస్సై మునీర్ అహ్మద్ అప్రమత్తమై నారు ఈ తతంగం పై ఎమ్మెల్యే నందమూరి బాలయ్య వెంటనే స్పందించి ఆ గ్రామానికి సంబంధించిన స్మశాన వాటిక రహదారి ఏర్పాటుకు రెండు రోజులలో తన సొంత ఖర్చు చేస్తామని సెల్‌ఫోన్ ద్వారా దళిత సంఘ నాయకులకు తెలిపారు ఇప్పటికిప్పుడే రహదారి కావాలని బిస్మించి శవంతో తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలుపడంతో ఆయన సహృదయంతో సొంత నిధులతో వెంటనే రహదారి పూర్తి గా పరిష్కారమయ్యేలా చేశారు, దీంతో దళితులు నిరసన విరివింప చేసి వెనుతిరిగారు. ఖననం అనంతరం మద్దతు తెలిపిన ప్రజాసంఘాల నాయకులకు అధికారులకు, ఎమ్మెల్యే బాలయ్యకు అధికార పార్టీ నాయకులైన మండల కన్వీనర్ శ్రీనివాసులు, రాష్ట్ర ఎస్సీ సెల్ డైరెక్టర్ బేకరీ గంగాధర్, తదితర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

14 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయిన ఉష్ణోగ్రత

విశాలాంధ్ర-నంబులపూలకుంట: నంబులపూలకుంట మండలంలో 50 సంవత్సరాల్లో ఎప్పుడూ లేనివిధంగా చలి తీవ్రత నమోదైంది. గత కొన్ని రోజులుగా ఉష్ణోగ్రతలు 13 నుంచి 15 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉండగా, సరాసరి 14 డిగ్రీల సెల్సియస్‌గా నమోదు అవుతున్నాయి. దీంతో ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు చలితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి 9 గంటల నుంచే పొగమంచు కమ్మేయడంతో వాహనదారులు రవాణాలో అవస్థలు పడుతున్నారు. చలితీవ్రత కారణంగా ఉదయం వేళల్లో జనజీవనం స్తంభించినట్లు మారింది. ప్రజలు వేడి దుస్తులు, మంటల ఆశ్రయంతో చలిని తట్టుకుంటున్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర-తలుపుల : నూతన కాలువ గ్రామంలో స్థానికంగా నివసిస్తున్న షేక్ అస్రి ఫున్‌కు షేక్ మహమ్మద్ రఫీ కుమారుడు. అతనికి ఒక కన్ను లేక అనారోగ్యంతో బాధపడుతూ 40 శాతం డిజేబుల్ సర్టిఫికెట్ ఉన్నా పింఛన్ లేదు. ప్రతిరోజు ఆ తల్లికి వచ్చే పింఛనుతోనే కుమారుని చూసుకుంటూ రోజువారి జీవనం కోసం ఇబ్బంది పడుతున్నార్న విషయం ఫ్రెండ్స్ ట్రస్ట్ కు తెలియగానే లిదైర్ పర్సన్ మన్సూర్ వారి కుటుంబానికి ధైర్యం చెప్పి నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. తలుపుల ఎగుపేటవీధిలో ఉండే షేక్ హుస్సేన్ పీరా ఆటో నడపకుంటూ జీవితం కొనసాగించేవారు. అనారోగ్యంతో బాధపడి ఎటువంటి పనిచేయలేక వారి కుటుంబం ఇబ్బంది పడుతున్నారని గ్రహించి ఫ్రెండ్స్ ట్రస్ట్ ఫౌండర్ మన్సూర్ కుటుంబానికి నిత్యావసర సరుకులు పంపిణీ చేసి వారి పిల్లలకి విద్యాపరంగా తోడు ఉంటామని భరోసా కలిగించారు ఈ కార్యక్రమంలో స్థానికులు ఆంటోనీ, హుస్సేన్ పీరా, చక్రీ పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్రపై ప్రతిజ్ఞ

విశాలాంధ్ర-గుడిబండ : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తహశీల్దార్ శ్రీధర్ ఎంపీడీవో కేశవరెడ్డిల ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. రాష్ట్రాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యంగా, సంపన్నంగా మార్చడానికి ప్రజలందరూ కలిసికట్టుగా కృషి చేస్తామని తెలిపారు. అలాగే ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ, తడి-పొడి చెత్త వేరుచేయడం, పర్యావరణ పరిరక్షణ, మొక్కల పెంపకం వంటివి ప్రధాన అంశాలుగా ఉంటాయ న్నారు. ప్రతి నెలా మూడో శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించి, స్వచ్ఛతను అలవాటుగా మార్చుకుంటూ, స్వచ్ఛమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని ప్రతిజ్ఞ చేశారు. తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి రీసైక్లింగ్ చేసి చెట్లను నాటడం, నీటి వనరులను కాపాడుకోవడం ద్వారా కృషిచేద్దామని తెలిపారు. డిప్యూటీ ఎంపీడీవో నాగరాజునాయక్, ప్రధానోపాధ్యాయుడు గోవిందప్ప, వీఆర్వో త్యాగరాజస్వామి, చంద్రప్ప పాల్గొన్నారు.

జగనన్న జన్మదిన వేడుకలకు తరలిరండి

విశాలాంధ్ర-అమడగూరు : మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో ఆదివారం వైసీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి జగనన్న జన్మదిన వేడుకలు నేడు ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు పార్టీ మండల కన్వీనర్ తనకంటూ జయప్ప తెలిపారు. ఆయన మాట్లాడుతూ బస్టాండ్ ప్రాంతంలో ఉన్న వైయస్సార్ విగ్రహం ఎదుట భారీ కేక్‌కట్ చేసిన అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పాలు, బెడ్లు, పండ్లు పంపిణీ చేయునున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని జడ్పీటిసి, ఎంపీటీసీలు, సర్పంచులు, అనుబంద సంఘాల అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఎంబీఏలో సత్తా చాటిన విద్యార్థిని

విశాలాంధ్ర-అగళి : బెంగుళూరు విద్యానిధి కాలేజీలో విద్యాభ్యాసం చేస్తున్న అగళి మండలం ఆర్‌జి పల్లి పంచాయతీ బొమ్మరసనపల్లి గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు లింగరాజు కుమార్తె వసంత ఎంబీఏ పరీక్షలో 85 శాతం ఉత్తీర్ణత సాధించింది. అగళి మండలం ఆర్‌జిపల్లి పంచాయతీ బొమ్మరసన పల్లి టీడీపీ సీనియర్ నాయకులు లింగరాజు కుమార్తె వసంత బెంగుళూరు విద్యానిధి కాలేజీలో విద్యాభ్యాసం చేసి ఎంబీఏ పరీక్షలో 85 శాతం ఉత్తీర్ణత సాధించిండంతో ఎమ్మెల్యే ఎంఎస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, అగళి జడ్పీటీసీ ఉమేష్, టీడీపీ నాయకులు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-కొత్తచెరువు : ఈనెల 23వ తేదీ కొత్తచెరువులోని శివ సాయి డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నామని, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి హరికృష్ణ, తెలిపారు. కళాశాల ఆవరణంలో టీడీపీ నాయకులతో కలిసి జాబ్‌మేళా పోస్టర్లను ఆవిష్కరించారు. మంగళవారం 20 కంపెనీలు ఇక్కడ జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొంటాయని. 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల లోపున్న యువతీ యువకులు. పదవ తరగతి ఇంటర్ డిగ్రీ డిప్లమా చేసిన వారు సర్టిఫికెట్లు జిరాక్సులు ఆధార్ కార్డు రెండు ఫోటోలు తీసుకురావాలన్నారు. ఇందులో పాల్గొనాలన్నారు. ఇంటర్వ్యూలో ఎంపికైన అభ్యర్థులకు పదివేల నుండి 25 వేల రూపాయల వరకు జీతం అందజేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివ సాయి కళాశాల కరస్పాండెంట్ శేషప్ప, వేణుగోపాల్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జాకీర్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాకేష్, టీడీపీ నాయకులు ఎస్ శ్రీనివాసులు, టౌన్ కన్వీనర్ పలిపి శ్రీనివాసులు పాల్గొన్నారు.

టీడీపీ కన్వీనర్‌కు సన్మానం

విశాలాంధ్ర-కదిరి టౌన్: టీడీపీ నల్లచెరువు మండల కన్వీనర్ గా రెండోసారి ఎన్నికైన పి.రాజశేఖర్‌కు శనివారం ఘనంగా సన్మానించారు. ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిటెంట్లు, సిబ్బంది ఆయన్ను కలసి పూల మాలలు, దుశ్శాలవాలతో ఘనంగా సన్మానించారు. మండలంలోని పార్టీ కార్యకర్తలు, ముఖ్య నాయకులు కూడా కలసి అభినందించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ బలహీన వర్గాలకు చెందిన వారిని మండల కన్వీనరుగా ఎంపిక చేయడం చాలా అభినందనీయమన్నారు. అన్నీ వర్గాలను సమన్వయం చేసుకుంటూ పార్టీని బలోపేతం చేయడానికి ఆయన కృషి చేయాలన్నారు.

సత్తెమ్మ ఆలయానికి రూ.50 వేలు విరాళం

విశాలాంధ్ర-లేపాక్షి: కంచి సముద్రం పంచాయతీలోని మామిడి మాకలపల్లి గ్రామ దేవత సత్తెమ్మ దేవాలయ పునర్నిర్మాణం కోసం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర మైన్స్ అండ్ స్టోన్స్ క్రషర్ మేనేజింగ్ పార్ట్నర్ సుధీర్‌రెడ్డి రూ.50 వేలు అందజేశారు. శనివారం మధ్యాహ్నం మామిడి మాకలపల్లి గ్రామస్తులు నిర్మాణం జరుగుతున్న విషయాన్ని క్రషర్ యాజమాన్యానికి తెలియజేయడంతో స్పందించిన యాజ మాన్యం ఆలయ కమిటీ సభ్యులకు నగదును అందజేశారు. అనంతరం సుధీర్ రెడ్డిని పూలమాలలతో ఘనంగా సన్మానించారు కృష్ణారెడ్డి చంద్రారెడ్డి పాల్గొన్నారు.

ఉపాధి హామీ పేరు మార్చడం తగదు

విశాలాంధ్ర-ధర్మవరం : ఉపాధి హామీ పతకాని పేరు మార్చిన బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్మవరం కాంగ్రెస్ పార్టీ తరపున తుంపర్తి పరమేష్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయడం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ బీజేపీ అభివృద్ధి చేయడం చేతకాక పతకాల పేరు మార్చుకుంటూ పోతోందని పల్లెలు దేశ అభివృద్ధికి పట్టుకొమ్మలు అని ,గాంధీ నమ్మిన గ్రామ స్వరాజ్యానికి కాంగ్రెస్ పార్టీ పునాది వేసిన పతకం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం దీనివల్ల పేదలకి ఉపాధి కల్పించి వలసలు ఆపాలి అనే సంకల్పంతో ఏర్పాటు చేయడం చేయడం జరిగింది కానీ బీజేపీ ప్రభుత్వం అభివృద్ధి చేయలేక పతకాల పేరు మార్చిన బీజేపీ ప్రభుత్వం అని తెలిపారు. గతంలో కాంగ్రెస్ కేంద్ర ప్రభుత్వం 90 శాతం రాష్ట్ర ప్రభుత్వం 10 శాతం నిధులతో ఏర్పాటు చేయడం జరిగితే ఇప్పుడు బీజేపీ ప్రభుత్వం కేంద్రం 60 శాతం రాష్ట్ర ప్రభుత్వం 40 శాతానికి కుదించి రాష్ట్రల మీద భారం మోపి ఎంజీఎన్ఆర్ఈఏను నిర్వీర్యం చేసేవిధంగా తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని తెలిపారు. పెట్టుబడి భారమైన రైతంగానికి అండగా ఉపాధిహామిని అనుసంధానం చేసి రైతులకు భారాన్ని తగ్గించాలని లేనియడల ధర్మవరం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలతో కలసి పోరాటం చేస్తామని తెలిపారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, ఆదివారం 21, డిసెంబరు 2025

యువత పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

విశాలాంధ్ర - జేఎన్టీయూ ఏ: యువత పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి అని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. ప్రతి నెల మూడో శనివారం నిర్వహించే స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం అనంతపురం నగరంలోని జేఎన్టీయూలో ఉన్న రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ "పర్యావరణంలో అవకాశాలు" అనే ఇతివృత్తంతో నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు తయారు చేసిన పలు ఉత్పత్తులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. తాను చదువుకునే సమయంలో ఇన్ని రకాల అవకాశాలు ఉండేవి కావని, ఇప్పుడైతే రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్, అటల్ ఇంకుబేషన్ సెంటర్, అవకాశాలు అందుబాటులో ఉన్నాయని, వాటిని ఉపయోగించుకుని యువత, నిరుద్యోగులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు స్టార్టప్ లను ఏర్పాటు చేసేందుకు ముందుకు రావాలన్నారు. మంచి ఐడియాలు ఆలోచనలు ఉన్నట్లయితే వాటిని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్, అటల్ ఇంకుబేషన్ సెంటర్ లాంటి సంస్థల్లో మరింత అభివృద్ధి చేసుకొని వ్యాపార అవకాశాలను ముందుకు వెళ్ళవచ్చన్నారు. జిల్లాలో వ్యవసాయ, ఉద్యాన వన పంటలు ఎక్కువగా ఉన్నాయని, వాటిలో అరటి పంట కోత తర్వాత కూడా వాటిని నార, ఉత్పత్తులు చేయడం వినియోగించవచ్చని, అలాంటి వినూత్న ఆలోచనలతో ముందుకు రావాలన్నారు. పీఎం ఈజీపి, ఇతర పథకాలు ఉన్నాయని, వాటిని ఉపయోగించుకోవాలని, ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీనివాస్ యాదవ్, జడ్పీ సీఈఓ శివ శంకర్, డిపిఓ నాగరాజునాయుడు, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాపరెడ్డి, అటల్ ఇంకుబేషన్ సెంటర్ సిఈఓ డా.చంద్రమౌళి, ఏపీఐఐసీ జూనియర్ మేనేజర్ శివ మోహన్, మేనేజర్ మల్లికార్జున, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, విద్యార్థినీ విద్యార్థులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

నిండు జీవితానికి రెండు చుక్కలు వేయించండి

విశాలాంధ్ర - అగళి: నిండు జీవితానికి 0-5 సంవత్సరాలలోపు పిల్లలకు రెండు చుక్కలు వేయించాలని శనివారం మండలంలోని ఇనగాలూరు గ్రామంలో విద్యార్థులచే అవగాహన ర్యాలీ చేపట్టారు. పోలియో నిర్మూలన లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పల్స్ పోలియో కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని ప్రజల సహకారం అవసరమని ఐదేళ్లలోపు చిన్నారులందరికీ పోలియో రహిత భవిష్యత్తును అందించడమే లక్ష్యంగా ఈనెల 21న పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వైద్యఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శివానంద ఆదేశాల మేరకు శనివారం పల్స్‌పోలియోకు సంబంధించిన వాల్ పోస్టర్లను వైద్యాసిబ్బంది విడుదల చేశారు. అనంతరం సూపర్వైజర్ జయమ్మ ,మాట్లాడుతూ,మండలంలోని 0-5 ఏళ్ల వయస్సు గల చిన్నారులకు రెండు పోలియో చుక్కల మందు వేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు.ఏఎన్ఎం శోభారాణి మాట్లాడుతూ ఇనగలూరు సబ్ సెంటర్ లో మూడు కేంద్రాలుగా విభజించి ఒకటి ఇనగలూరు. రెండు దొక్కలపల్లి .మూడు తోనసనపల్లి, పోలియో కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో ఎ ఎన్ ఎం శోభారాణి స్కూల్ టీచర్స్, సబ్ సెంటర్ఆరోగ్య సిబ్బంది, విద్యార్థులు,అంగన్వాడీ టీచర్స్, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

పల్స్ పోలియో పై ర్యాలీ..

విశాలాంధ్ర-ఉరవకొండ: పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ శనివారం ఉరవకొండ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రభుత్వ హాస్పిటల్ డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ చౌదరి, డాక్టర్ సాహితీ పట్టణ ఆరోగ్య కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు మరియు కరీబసప్ప హై స్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ చౌదరి మాట్లాడుతూ ఉరవకొండ పట్టణం నందు పుట్టిన బిడ్డ నుండి 5 సంవత్సరాల పిల్లలు 4541 వున్నారు. పల్స్ పోలియో కార్యక్రమం డిసెంబర్ 21 వ తేదీ నుండి 23 వ తేదీ వరకు 3రోజులు జరుగును. పట్టణం లో ఈ కార్యక్రమం కొరకు 20 పోలియో బూతులు, 1 ట్రాన్సిట్ పాయింట్ ఆర్టీసీ బస్టాండ్ మరియు 1 మొబైల్ టీమ్, 88 మంది సిబ్బంది ని ఏర్పాటు చేశామని మొదటి రోజు పల్స్ పోలియో కేంద్రం నందు, రెండు, మూడు రోజులు ఇంటికి ఇంటికి వెళ్లి చుక్కలు మందు వేయంచుకొని పిల్లలకు వేయడం జరుగుతుందని తెలిపారు.

పర్యావరణాన్ని కాపాడటం అందరి బాధ్యత

విశాలాంధ్ర-ఉరవకొండ: పర్యావరణాన్ని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.ఆదినారాయణ అన్నారు. శనివారం కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. పర్యావ రణం వలన మనకు స్వచ్ఛమైన గాలి, నీరు, ఆహారం లభిస్తాయని అలాగే మానవ ఆరోగ్యానికి మేలు చేస్తుందని, ప్లాస్టిక్ వంటి కాలుష్యాన్ని తగ్గిస్తుందని, ప్రతి ఒక్క విద్యార్థి పర్యావరణాన్ని పరిరక్షించడం వలన ప్రకృతి సంపదను కాపాడుకోవడం, మానవ కార్యకలాపాల వల్ల జరిగే కాలుష్యాన్ని తగ్గించి ,భావితరాలకు ఆరోగ్యకరమైన సురక్షితమైన పర్యావరణాన్ని అందించవచ్చని సూచించారు. అలాగే కళాశాలలో మొక్కలు నాటడం, ప్లాస్టిక్ వాడకం తగ్గించడం, నీటిని పొదుపు చేయడం ముఖ్యంగా పర్యావరణ పట్ల అవగాహన పెంచుకోవడం మన అందరి బాధ్యతని తెలియజేశారు. అనంతరం అధ్యాపకులు మరియు విద్యార్థులుతో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఏం. పరమేష్ ,కామర్స్ అధ్యాపకులు నీలి వెంకటేశులు, ప్రభాకర్, సీతారామ గుప్తా, రామాంజనేయులు, నాగేందర్ రెడ్డి ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

పల్స్ పోలియోపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-గుడిబండ: మండల కేంద్రంలో పల్స్ పోలియోపై వైద్యాధికారి డాక్టర్ శివానంద ఆదేశాలతో సిహెచ్ఓ కృష్ణవేణి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఐదు సంవత్సరాల పిల్లలకు రెండు పోలియో చుక్కలు వేయించి పోలియోను నిర్మూలించాలని శనివారం గుడిబండ పురవీధుల గుండా విద్యార్థులతో కలిసి పల్స్ పోలియోపైన అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీ గ్రామాలలోని బూతులలో అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల పిల్లల వరకు రెండు పోలియో చుక్కలు వేయించి పోలియోను నిర్మూలించాలని నిండు జీవితం నాకు రెండు పోలియో చుక్కలోని ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ నరసింహారావు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జయరాం ఉపాధ్యాయుడు పాల్గొనరావు, ఏఎన్ఎం సరిత, ఆశా వర్కర్లు అంజమ్మ,లక్ష్మీదేవి,శోభ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-పెనుకొండ: సత్య సాయి జిల్లా పుట్టపర్తి కేంద్రం నందు బిజెపి కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన వివిధ మోర్చాల అధ్యక్షులకు బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ వారికి నియామక పత్రాలు అందజేశారు ఈ సందర్భంగా పెనుకొండలోని బిజెపి నాయకుడు గోపీనాథ్ ఎస్సీ మోర్చా అధ్యక్షుడిగా ఎన్నికైనందున గోపీనాథ్ కూడా నియామక పత్రం అందజేయడం బాధ్యతలను స్వీకరించడం చేశారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అందరిని ఘనంగా సన్మానించారు అలాగే గోపీనాథ్ పెనుకొండ వాసులు ఘనంగా సత్కరించారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ బిజెపి బలోపేతానికి ఎస్సీలు అభివృద్ధికి పార్టీలో ఎస్సీల సఖ్యతను పెంచడానికి నా వంతు కృషి చేస్తానని గోపీనాథ్ తెలిపారు.

జూనియర్ కళాశాలలో స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర

విశాలాంధ్ర-పెనుకొండ: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్రలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ కే సుదర్శన్ ఆధ్వర్యంలో విద్యార్థుల చేత స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు.ప్రిన్సిపల్ మాట్లాడుతూ శ్రమదానం చేసి పరిశుభ్రతను పాటించవలనని మీ తోటి వారికి పరిసరాలు మరియు నివాసాల ద్వారా ఉత్పన్నమయ్యే వ్యర్థాలను వనరులుగా ఉపయోగిస్తూ స్వయం ఉపాధి పై అవగాహన కలిగి ఉండవలెనని విద్యార్థులకు తెలిపారు. తడి చెత్త పొడి చెత్త గురించి అవగాహన, మరియు ప్లాస్టిక్, ఎలక్ట్రానిక్ వేస్టేజ్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటరీలు, ఎన్ఎస్ఎస్ పిఓ శ్రీలేఖ,శివన్న, రవికుమార్, నరసింహమూర్తి, ఉమా శంకర్, ఆర్ఆర్ సి, జయప్రకాష్ పాల్గొన్నారు.

మీ పిల్లలు ఎలా చదువుతున్నారు..?

విశాలాంధ్ర-బొమ్మనహాల్: పదో తరగతి పరీక్ష రాయబోతున్న విద్యార్థులు ఇళ్ల వద్ద ఎలా చదువుతున్నారో గమనించేందుకు ఉపా ధ్యాయులు ఇంటింటి సందర్శన కార్యక్రమం చేపట్టారు. ఉద్దేహాల్ లోప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యా ర్థుల ఇళ్లకు ప్రధానోపాధ్యాయుడు అధిశేషు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు శుక్రవారం,శనివారం రెండు రోజులు విద్యార్థులు ఎలా చదువుతున్నారని రాత్రి వేళలో వెళ్లారు. ఈ మూడు నెలలు విద్యార్థికి ఏ పని అప్పగించొద్దని, చదువుకునేందుకు ప్రశాంత వాతావరణాన్ని కల్పించాలని, విద్యార్థులకు ఏ విధమైన పనులు చెప్పరాదని, తల్లిదండ్రులు కూడా టీవీలు రాత్రి సమయంలో వాడరాదని విద్యార్థులు తల్లిదండ్రులకు తెలియజేశారు. ఆహారం, నీరు విషయంలో శ్రద్ధ తీసుకోవాలని ,తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు పవన్ కుమార్ , సుధీర్ కుమార్ , నాగరాజు, కృష్ణంరాజు,పాల్గొన్నారు.

పల్స్ పోలియోపై ర్యాలీ

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని కొలగనహళ్లి గ్రామంలో శనివారం ఎంఈఓ మల్లికార్జున, అంగన్వాడి సూపర్వైజర్ గీత ఆధ్వర్యంలో పల్స్ పోలియో ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు, అంగన్వాడిసిబ్బంది గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ప్రతి 0 నుండి 5 సంవత్సరాల పిల్లాలుకు పోలియో చుక్కలు వేయించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. పోలియో రహిత భారతదేశాన్ని నిర్మించాలని దీనికి ప్రజలందరూ సహకరించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు శివమ్మ, నాగజ్యోతి, గిరిజ, రాధిక, తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబుతో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు

విశాలాంధ్ర-నంబులపూలకుంట: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "ముస్తాబు" కార్యక్రమం శనివారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి రానుంది. ఇప్పటికే పార్వతీపురం మన్యం జిల్లాలో ప్రయోగాత్మకంగా అమలు చేసిన ఈ కార్యక్రమాన్ని అన్ని పాఠశాలలు, జూనియర్ కాలేజీలకు విస్తరిస్తూ పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులు ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కాలేజీలకు వర్తిస్తాయని స్పష్టం చేశారు. కార్యక్రమం అమలుకు సంబంధించి ప్రభుత్వం ఎస్ఓపీని కూడా విడుదల చేసింది. ఈ కార్యక్రమం అమలులో భాగంగా శనివారం ఎజిసిడిఓ అనిత మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినులకు "ముస్తాబు" కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యాన్ని దృశ్యమాలిక ద్వారా సున్నితంగా వివరించారు. విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రత పెంపొందించడం, నీటి సంబంధిత వ్యాధులు, చర్మ వ్యాధులు, అంటువ్యాధుల వ్యాప్తిని నివారించడం, అలాగే క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంచడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఆమె తెలిపారు. పాఠశాలలు, జూనియర్ కాలేజీల్లో శుభ్రత, ఆరోగ్యం, హుందాతనం, స్నేహపూర్వక వాతావరణాన్ని పెంపొందించడమే "ముస్తాబు" ఉద్దేశ్యమని వివరించారు. ప్రతి విద్యార్థి శుభ్రమైన యూనిఫాం, బూట్లు ధరించాలని, గోర్లు కత్తిరించుకోవాలని, జుట్టు శుభ్రంగా దువ్వుకోవాలని సూచించారు. ముఖం, చెవులు పరిశుభ్రంగా ఉంచుకోవడం, టాయిలెట్‌కు వెళ్లిన తర్వాత, భోజనానికి ముందు చేతులు కడుక్కోవడం, పరిశుభ్రమైన నీరు తాగడం అలవాటు చేసుకోవాలన్నారు. ప్రతి పాఠశాల, జూనియర్ కాలేజీలో "ముస్తాబు కార్నర్" ఏర్పాటు చేయాలని, వీలైన చోట అద్దం ఏర్పాటు చేసి విద్యార్థులు తమ పరిశుభ్రతను స్వయంగా పరిశీలించుకునేలా చూడాలని తెలిపారు. సబ్బు లేదా హ్యాండ్‌వాష్‌ను అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రతి వారం పరిశుభ్రతకు సంబంధించిన సూచికలు రూపొందించి "ముస్తాబు స్టార్స్" పేర్లను ప్రదర్శించాలన్నారు. విద్యార్థుల్లో కొందరిని హైజిన్ లీడర్లుగా ఎంపిక చేసి కార్యక్రమం అమలులో భాగస్వాములను చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపాళ్లు, ప్రధానోపాధ్యాయులు, జూనియర్ లెక్చరర్లు, ఉపాధ్యాయులు, హాస్టల్ వార్డెన్లు పర్యవేక్షిస్తారని, శనివారం ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని 90 రోజుల అనంతరం సమీక్షించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఓ రిహానా, జీఎంఎస్కే ఫర్హానా, పాఠశాల బోధనా సిబ్బంది పాల్గొన్నారు.

శ్వేత పత్రం విడుదల చేయాల్సిందే..!

విశాలాంధ్ర-ధర్మవరం: నాలుగు లక్షల ఉద్యోగాల ముసుగులో యువతకు నమ్మకద్రోహం చేసిందని ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాల్సిందేనని బహుజన సమాజ్ పార్టీ ధర్మవరం నియోజకవర్గం తెలిపారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్న "నాలుగు లక్షల ఉద్యోగాల భర్తీ" అనేది ఒక పచ్చి అబద్ధమని, ఇది నిరుద్యోగ యువతను నిలువునా వంచించడమేనని మండిపడ్డారు. ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తీవ్రంగా వారు ఖండించారు. నిరుద్యోగ యువత ఉపాధి కోసం కళ్లు కాయలు కాచేలా ఎదురుచూస్తుంటే, వాస్తవంగా భర్తీ కాని పోస్టులను, తాత్కాలిక, ఔట్‌సోర్సింగ్ , కాంట్రాక్ట్ ఉద్యోగాలను కలిపి లక్షల ఉద్యోగాలు ఇచ్చినట్లు చెప్పడం ప్రజలను మభ్యపెట్టడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 16 ప్రకారం ప్రభుత్వ ఉద్యోగాల్లో కల్పించాల్సిన సమాన అవకాశాలను ప్రభుత్వం కాలరాస్తోందని విమర్శించారు. శాశ్వత ఉద్యోగాల భర్తీ చేపట్టకుండా కాలయాపన చేయడం యువత భవిష్యత్తును అంధకారం చేయడమేనన్నారు. కనీస వేతన చట్టాలను గౌరవించకుండా, ఉద్యోగ భద్రత లేని తాత్కాలిక నియామకాలను చూపించి గొప్పలు చెప్పుకోవడం రాజకీయ మోసానికి పరాకాష్ట అని ధ్వజమెత్తారు. ప్రభుత్వం ఇప్పటికైనా అబద్ధపు ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు.నిజంగా ప్రభుత్వం ఎన్ని కొత్త శాశ్వత ఉద్యోగాలు ఇచ్చిందో వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని, నిరుద్యోగ యువతకు కాలపరిమితితో కూడిన స్పష్టమైన ఉద్యోగ ప్రణాళికను ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. నిజాలను దాచిపెట్టి అబద్ధాలతో పాలన సాగించడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బత్తలపల్లి మండల అధ్యక్షుడు అమర్నాథ్, నియోజకవర్గ కార్యదర్శి సాకే హరి కుమార్ , ఇతర పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఇసుక దోపిడీతో నేల కోరిన నీలగిరి

విశాలాంధ్ర-గుడిబండ: మండల కేంద్రంలోని గుడిబండ గ్రామ సమీపంలో ఉండే చెరువులో ఉన్న ఇసుకను ఇసుక దోపిడి దారులు అక్రమంగా రవాణా చేసి గ్రామ పంచాయతీకి తీవ్రమైన నష్టం కలిగిస్తూ గ్రామపంచాయతీ ఆదాయం చేకూర్చే నీలగిరి చెట్లు నేలకొరుగుతున్నాయి. నీలగిరి చెట్లు చుట్టూ ఇసుక తవ్వి అక్రమంగా సంపాదించుకుంటున్న దళారుల వల్ల చెరువులో ఉండే నీలగిరి చెట్లు నుండి వచ్చే ఆదాయాన్ని గ్రామపంచాయతీ కోల్పోతుంది. అలాగే చెరువులో ఉన్న విద్యుత్తు స్తంభాలు చుట్టూ ఇసుకను తవ్వడంతో ఇటీవల కృష్ణా జలాలు గుడిబండ చెరువుకు చేరడంతో నీలగిరి చెట్లు చుట్టూ మట్టి దిబ్బ ఉండడంతో విద్యుత్ స్తంభాలు వాలి నెలకొరిగాయి. ఇసుక దళారుల వల్ల గుడిబండ పట్టణానికి శనివారం విద్యుత్ అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న విద్యుత్ అధికారులు చెరువులోని నీళ్లలోకి దిగి దాదాపు రెండు గంటల పాటు విద్యుత్ తీగలు ఏర్పాటుచేసి గుడిబండ పట్టణానికి విద్యుత్ సౌకర్యం కల్పించారు.

డ్రగ్స్,మాదక ద్రవ్యాలపై అవగాహన

విశాలాంధ్ర-కదిరి: జీవితం చాలా విలువైనది!.. డ్రగ్స్ బారిన పడవద్దని కలెక్టర్ శ్యాం ప్రసాద్,ఎస్పీ సతీష్ కుమార్, ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు.శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆర్ అండ్ బి కార్యాలయంలో ఏర్పాటు చేసిన డ్రగ్స్,మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై, విద్యార్థులకు అవగాహన కల్పించారు.మాదక ద్రవ్యాలు వ్యక్తిని కాదు, కుటుంబాన్ని కాదు,సమాజాన్నే నాశనం చేస్తాయని, డ్రగ్-ఫ్రీ ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో యువత భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.విద్యార్థులు, డ్రగ్స్ వ్యతిరేకంగా తమ సహకారం అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు.స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ ఆర్ అండ్ బి కార్యాలయం నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీగా వెళ్లి మానవహారంగా ఏర్పడి స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి శివన్నారాయణ స్వామి, సిఐలు నారాయణరెడ్డి నిరంజన్ రెడ్డి నాగేంద్ర, కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకులను పరామర్శించిన ఎమ్మెల్యే సునీత

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం : రాప్తాడు నియోజకవర్గానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు, రామగిరి మండల మాజీ పరిషత్ అధ్యక్షుడు, హిందూపురం పార్లమెంటు బిసి సెల్ అధ్యక్షుడైన బడముద్దల రంగయ్య రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై గాయాలతో అనంతపురంలోని ఒక ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా ఆయన్ను ఎమ్మెల్యే సునీత పరామ ర్శించారు. మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు. కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు. అలాగే రామగిరి మండలం కంచికుంట గ్రామానికి చెందిన గొల్ల వరుణ్ కుమార్ వారం రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి అనంతపురం లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఎమ్మెల్యే సునీత పరామర్శించారు. ఆయనకు అత్యవసరంగా ఆపరేషన్ చేయాల్సి ఉండగా.. వైద్య సహాయం నిమిత్తం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ద్వారా వచ్చిన రూ.4.50 లక్షల ఎల్ఓసిని కుటుంబ సభ్యులకు అందజేశారు. అవసరమైతే ప్రభుత్వం నుంచి మరింత సాయం అందిస్తామని అధైర్య పడవద్దని వారికి సూచించారు. మరోవైపు అనారోగ్య కారణాలతో చికిత్స పొందుతున్న తోపుదుర్తి గ్రామానికి చెందిన ఆదినారాయణను కూడా పరామ ర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

ఆన్‌లైన్ లావాదేవీల్లో అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: డిసెంబర్ 18 నుంచి 24 వరకు నిర్వహించే జాతీయ వినియోగదారుల హక్కుల పరిరక్షణ దినోత్సవ వారోత్సవాల సందర్భంగా వినియోగదారులు ముఖ్యంగా ఆన్‌లైన్ లావాదేవీల్లో అత్యంత జాగ్రత్తలు పాటించాలని రాష్ట్ర వినియోగ, సామాజిక సేవా అవార్డు గ్రహీత, జిల్లా కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సభ్యులు చల్లా కిషోర్ చౌదరి సూచించారు. కంబదూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ వి.వి. శ్రీ వల్లి అధ్యక్షతన శనివారం జరిగిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం జాతీయ వినియోగదారుల వారోత్సవాల థీమ్‌గా "వినియోగదారుల డిజిటల్ న్యాయపరిపాలన ద్వారా సమర్థ సత్వర పరిష్కారం - డిజిటల్ ఈ-ఫైలింగ్‌కు డిజిటల్ సౌలభ్యం" అనే అంశాన్ని ఎంపిక చేశారని తెలిపారు. వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం-1986పై విస్తృత అవగాహన కల్పించడంతో పాటు, 2019లో తీసుకువచ్చిన సవరించిన చట్టంపై కూడా ప్రజల్లో ప్రచారం అవసరమని పేర్కొన్నారు. వినియోగదారులు కొనుగోలు చేసే వస్తువుల నాణ్యత, ఎక్స్‌పైరీ తేదీ, తయారీ తేదీ, ఎంఆర్పీ ధరలను తప్పనిసరిగా పరిశీలించాలని,ప్రతి కొనుగోలుకూ రసీదు తీసుకోవడం అలవాటుగా చేసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో లెక్చరర్లు రూపకళ, సావిత్రి, భాగ్యలక్ష్మి, బోధనేతర సిబ్బంది నసీమ,వన్నూరస్వామి తదితరులు పాల్గొన్నారు.

పుట్టినరోజు సందర్భంగా అన్నదానం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని శ్రీ లలిత నాట్య కళానికేతన్ గురువులు బాబు బాలాజీ పెద్ద కుమార్తె హర్షశ్రీ పుట్టినరోజు సందర్భంగా అధ్యక్షులు రామాంజనేయులు ఆధ్వర్యంలో వారి సహకారంతో వృద్ధాశ్రమంలోని వారికి అన్నదానమును రామ లాలిత్యా చేతులమీదుగా పంపిణీ చేశారు. అనంతరం రామలాలిత్యా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మా ఇంటిలో అందరి పుట్టినరోజులు పండుగలకు ఇలా వృద్ధులకు, అనాధలకు అన్నదానము, వస్త్రధానము చేయడం మా అలవాటు అని వారు తెలిపారు. అదేవిధంగా మా వద్ద గల శిష్య బృందం కూడా ఇటువంటి పనులను కొనసాగించడం ఆనందదాయకమని తెలిపారు. అనంతరం రామాంజనేయులు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఘనంగా స్వరాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం

విశాలాంధ్ర-ధర్మవరం: స్థానిక కే.హెచ్.ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.బి.గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్, డా.కె.ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన స్వఛ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతు ఈ నెల మూడవ శనివారం స్వచ్ఛంధ్ర-స్వర్ణాంధ్రలో భాగంగా "పర్యావరణ రంగాలలో స్వయం ఉపాధి, వ్యవస్థాపక అవకాశాలు" పై దృష్టి, వ్యర్థాల నిర్వహణ (సేకరణ, రీసైక్లింగ్, అప్‌సైక్లింగ్)లో నైపుణ్య అభివృద్ధిని, పర్యావరణహిత ఉద్యోగాలను ప్రోత్సహించడము అనే అంశం మీద విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం కళాశాలలో ప్లాస్టిక్ వ్యర్థాలు తొలగించి, ఆవరణలో వున్న చెత్తను శుభ్రపరచి, మొక్కలను నాటి స్వఛ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేయడడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా.ఎస్. చిట్టెమ్మ, ఎ.కిరణ్‌కుమార్, ఎస్.పావని, ఎం.భువనేశ్వరి, వి.హైమావతి, ఎం.సరస్వతి, జి.మీనా, జి.ధనుంజయ,తదితర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలి దాతృత్వం

విశాలాంధ్ర-పెనుకొండ: వెంకటరెడ్డి పల్లి ప్రాథమికోన్నత పాఠశాల నందు సోషియల్ అధ్యాపకురాలు గిరిజమ్మ తల్లిదండ్రులు లేని 11 మంది విద్యార్థులకు రిలయన్స్ ట్రెండ్స్ నుంచి సొంత డబ్బులతో విద్యార్థులు కోరుకున్న దుస్తులను వితరణ గావించారు. మండల విద్యాధికారి రాఘవయ్య చేతులు మీదుగా ఈ దుస్తులను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎంఇఓ రాఘవయ్య,మాట్లాడుతూ గిరిజమ్మ దాతృత్వం గురించి శ్లాఘించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నారాయణ స్వామి ఆధ్వర్యంలో ఉపాధ్యయ బృందం భారతి, కరుణ కుమారి, రేష్మ భాను, ఆనందమ్మ,నరేష్ కుమార్, బాబు, చంద్రశేఖర్ విద్యార్థులు చైర్మన్ రవి విద్యార్థులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీవారి పల్లకి ఉత్సవం

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మండలం పెన్నాహోబిలం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీవారి పల్లకి ఉత్సవం కార్యక్రమం శనివారం సాయంత్రం వైభవంగా జరిగింది. శ్రీదేవి, భూదేవి సమేత నరసింహ స్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభయమానంగా తీర్చిదిద్దిన పల్లకిలో కొలవ దీర్చి ఆలయము చుట్టూ ప్రదక్షణ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

అంజన్నకు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-బొమ్మనహాల్: మండలంలో ప్రసిద్ధిగాంచిన నేమకల్ ఆంజనేయస్వామికి శనివారం ఆలయ ప్రధాన అర్చకులు అనిల్ కుమార్ చార్యులు ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పుష్పాలంకరణ, ఆకు పూజ, పంచామృత అభిషేకం, కుంకుమార్చన, తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త శ్రీనాథ్, అన్నదాన కమిటీ చైర్మన్ తిప్పేస్వామి, ఆలయ సిబ్బంది ఓబన్న, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.